

రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్

వార్త

# కనకమా కనికరించుమా



**ధరల పరుగుతో పుత్తడి ప్రియులకు షాక్**

**జిల్లాలో పడిపోయిన కొనుగోళ్లు**

**శ్రావణంలోనూ అంతంతమాత్రమే**

**కానరాని ధనత్రయోదశి సెంటిమెంట్**

**గత ఏడాది జిల్లాలో రూ.66కోట్లు అమ్మకాలు**

**ఈసారి రూ.40కోట్లకే పరిమితం**

**జ్యువెలరీ వ్యాపారాలకు తగ్గిన దీపావళి వెలుగులు**

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, అక్టోబరు 19 ప్రభాతవార్త** : బంగారం ధరలు వినియోగదారులకు అందు బాటులోకి వచ్చే అవకాశం కనిపించడం లేదు. ధరలు పెరగడమే తప్ప తగ్గడం అనేది చాలా అరుదుగా జరుగుతుంటుంది. తగ్గినా పదో పరకో.. తగ్గి కన్నీళ్లు తుడిచామన్నట్లుగా ఉంటుంది తప్ప బంగారం ధరలు మాత్రం ఇంకా పూర్తిగా దిగిరాలేదన్నది వాస్తవం. దీంతో రంగారెడ్డి జిల్లాలో ఈసారి దీపావళి శ్రావణమాసం, కార్తీకమాసంలో బంగారం అమ్మకాలు, కొనుగోలు నూటికి 20 శాతం పడిపోయాయి. రంగారెడ్డి జిల్లాలోని 8 నియోజకవర్గాల్లో 620 బంగారం షాపులు ఉండగా గత సంవత్సరం దాదాపు రూ.66కోట్ల వరకు దీపావళి సీజన్‌లో బంగారం అమ్మకాలు జరిగాయి. గత సంవత్సరంతో పోలిస్తే ఈ సంవత్సరం శ్రావణమాసం, కార్తీకమాసంలో భారీగా బంగారం కొనుగోళ్ల శాతం తగ్గిందని వ్యాపారవర్గాలు చెబుతున్నాయి. గత సంవత్సరం దీపావళి సీజన్‌లో తులం బంగారం రూ.67వేలు ఉండగా ఈ సంవత్సరం రూ.లక్ష31 వేల నుండి రూ.లక్ష35వేల వరకు మార్కెట్లో ధర పలుకుతోంది. ఈ సంవత్సరం వెండి తులం రూ.1750 నుండి రూ.1800 వరకు పలుకుతుంది. గత సంవత్సరం తులం వెండి రూ.800 వరకు మార్కెట్‌లో ధర పలికింది. గత సంవత్సరంలోనే బంగారం, వెండి ధరలు సగానికి సగం భారీగా పెరిగిపోవడంతో సామాన్య, మధ్య తరగతి పేద ప్రజలు బంగారం, వెండి కొనాలంటేనే బెంబేలేతుత్తున్నాయి.

**గణనీయంగా పెరిగిన బంగారం షాపులు**

జిల్లాలోని పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో గత 20 సంవత్సరాల్లో బంగారం దుకాణాల సంఖ్య గణనీయంగా పెరిగింది. గత 20 సంవత్సరాల క్రితం బంగారం కొనుగోలు చేసేది కేవలం సంపన్న, ధనిక వర్గాలకే పరిమితమైన ఈ బంగారం జిల్లాలో భూముల ధరలు, రియల్ ఎస్టేట్ వ్యాపారం బారీగా పెరగడంతో జిల్లాలోని అత్యధిక శాతం ప్రజలు బంగారం కొనుగోలుపై ఆసక్తిని కనబరచడంతో బంగారం వ్యాపారం మూడు పువ్వులు, ఆరు కాయలుగా వర్ధిల్లడంతో జిల్లా వ్యాప్తంగా ముఖ్యంగా పట్టణ ప్రాంతాలైనా శేరిలింగంపల్లి, రాజేంద్రనగర్, మహేశ్వరం, ఎల్బీనగర్, ఇబ్రహీంపట్నం నియోజక వర్గాల్లోని పరిధిలోని మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల పరిధిలోని ఆయా కాలనీల్లో పెద్ద పెద్ద బంగారం షాపులతో పాటు చిన్న చితక బంగారం షాపులు వెలిశాయి.

**వెలిగిపోయిన గోల్డ్ బిజినెస్**

దీంతో రాష్ట్ర రాజధాని నగరానికి వెళ్లకుండా దగ్గర్లో ఉన్న బంగారం షాపుల్లోనే పలు రకాల బంగారు గొలుసులు కొనుగోలు చేస్తున్నారు. పట్టణ ప్రాంతాల్లో బంగారం అమ్మకాలు, కొనుగోలు కార్తీకమాసంలో పెద్ద మొత్తంలో జరిగేవి. దీంతో కోట్లాది రూపాయల వ్యాపారం కొనసాగేదని బంగారం షాపులు నిర్వహిస్తున్న వ్యాపారులు అభిప్రాయ పడుతున్నారు. శేరిలింగంపల్లి లిమిట్ పరిధిలోని ఆయా ప్రాంతాల్లో చిన్నా, చితక, పెద్ద బంగారం షాపులు 120 వరకు ఉంటాయని సమాచారం. ఇక ఎల్బీనగర్ కార్పోరేషన్ పరిధిలో 130 వరకు ఉంటాయని అంచనా. ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో 100 వరకు బంగారం షాపులున్నాయి. చేవెళ్ల నియోజకవర్గంలో 60 వరకు ఉంటాయని సమాచారం. రాజేంద్రనగర్ నియోజకవర్గంలో 80 వరకు బంగారం షాపులున్నాయి. మహేశ్వరం నియోజకవర్గంలో బడంగ్ పేట, మీర్పేట్, ఆర్కేపురం, తుక్కుగూడ, కందుకూర్ లో దాదాపు 120 వరకు బంగారం షాపులుంటాయని సమాచారం. షాద్ నగర్ నియోజకవర్గంలో 60 బంగారు దుకాణాలుండగా 30 షాద్‌నగర్ టౌన్లో ఉన్నాయని సమాచారం. కల్వకుర్తి నియోజకవర్గంలో 80 బంగారం షాపులున్నాయని సమాచారం. గత సంవత్సరం శేరిలింగంపల్లిలో రూ.10కోట్లు అమ్మకాలు, ఎల్బీనగర్లో రూ.8కోట్లు, కల్వకుర్తిలో రూ.6కోట్లు, షాద్ నగర్‌లో రూ.10కోట్లు, ఇబ్రహీం పట్నంలో రూ.6కోట్లు, చేవెళ్లలో రూ.6కోట్లు, రాజేంద్రనగర్‌లో రూ.10కోట్లు, మహేశ్వరం నియోజకవర్గంలో రూ.10కోట్లు అమ్మకాలు జరిగాయని సమాచారం.

మిగతా 2లో

# షాపుల మధ్య దూరమేది?

**రద్దీ ప్రాంతాల్లో అనుమతులెలా వచ్చాయి!**

**శామీర్‌పేట మండలంలో బాణాసంచా షాపుల తీరుపై స్థానికుల ఆందోళన**

**శామీర్‌పేట, అక్టోబరు 19, ప్రభాతవార్త** : దీపావళి పండుగను పురస్కరించుకుని పలు చోట్ల నిబంధనలకు విరుద్దంగా పలు చోట్ల పటాకుల దుకాణాలు వెలిశాయి. ఫాస్ట్ ఫుడ్‌సెంటర్ల, హోటల్స్, ఎలక్ట్రికల్ షాపుల, బస్టాండ్‌ల పక్కనే ఉండటం చర్చనీయాంసమైంది. మండల పరిధిలోని తూంకుంటలో రాజీవ్ రహదారి మెయిన్‌రోడ్డు మార్గంలో జనసంచారం, వాహనాల రాకపోకలు జరుగుతున్న చోటే పటాకుల షాపులు ఏర్పాటు చేయటంతో ప్రమాదాలు పొంచి ఉంటాయని స్థానికులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. షాపుల మధ్య కనీసం మూడు మీటర్ల దూరం ఉండాలని, ప్రమాదాలు జరగకుండ వాటర్ డబ్బాలు మాత్రం పెట్టినప్పటికీ

మిగతా 2లో

# రేట్లు పేలాస్



దీపావళి
పేరు వినగానే.. ఆకాశంలోకి ఎగిరే రాకెట్లు.. భూమ్మీద గిర్రున తిరిగే భూచక్రాలు.. అగ్నిపూలను వెదజల్లే చిచ్చుబుడ్లు.. పెద్ద ఎత్తున శబ్దం చేసే టపాసులు గుర్తొస్తాయి.. కానీ ఈసారి దీపావళి రాకెట్ వేగంతో చుక్కలనంటిన ధరలను చూసి సామాన్యుడి కళ్ళు భూచక్రంలా తిరుగుతున్నాయి. ప్రభుత్వం జీఎస్టీ తగ్గించినా రంగారెడ్డి జిలాలలో క్రాకర్స్ వ్యాపారులు ధరలు పెంచి దగా చేస్తున్నారు.

**పేలుతున్న బాణాసంచా ధరలు**

**అడ్డగోలుగా వ్యాపారుల మాయాజాలం**

**మొక్కుబడిగా మధ్యతరగతి కొనుగోళ్లు**

**రేట్లు పెరిగినా వెనకాడని సంపన్న వర్గాలు**

**బెంబేలెత్తుతున్న సామాన్యులు!**

**పూజా సామాగ్రి విక్రయాల్లోనూ అదేతీరు**

**దుకాణాల ఏర్పాటులో నిబంధనలు పాటించారా?**

**వ్యాపారుల దోపిడీపై నిఘా లేదా?**

**అధికారులు దృష్టి పెట్టాలని డిమాండ్**

**(ప్రభాతవార్త, షాద్‌నగర్)**

రంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా దీపావళి సందడి నెలకొంది. దీపాలతో పండుగకు ప్రజలంతా ఆహ్వానం పలుకుతున్నారు. పూలు, ప్రమిదల కొనుగోళ్లతో మార్కెట్లన్నీ కళకళలాడిపోతున్నాయి. అయితే పెరిగిన ధరలతో ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు.

దీపావళి అంటేనే టపాసుల మోతమోగాల్సిందే. ఇక చిన్నారుల హడావుడి సంగతి అంతాయింతకాదు. అయితే ఏటా బాణసంచా ధరలు పెరుగుతుండటంతో సామాన్యులు బెంబేలెత్తుతున్నారు. గతంతో పోల్చితే పూజాసామగ్రితోపాటు టపాసులు ధరలు ఈ ఏడాది మూడింతలు పెరిగాయని ప్రజలు వాపోతున్నారు.

జిల్లా వ్యాప్తంగా వెయ్యికి పైగా టపాసుల షాపులు ఉండగా.. అనుమతి లేకుండా మరో 2వేల షాపులు నడుస్తున్నాయి.

పిల్లల సరదా కోసం తమ బడ్జెట్‌కి అనుగుణంగా టపాకాయలు కొనుగోలు చేస్తున్నారు. కాకర పువ్వొత్తులు, చిచ్చుబుడ్లు, తారాజువ్వలు ఇలా అన్నింటి ధరలు కొండెక్కాయి. గతంలో 1500 రూపాయలవి కొనుగోలు చేస్తే కుటుంబమంతా ఆనందంగా పండుగ చేసుకునేవాళ్లమని, ఇప్పుడు మూడు వేల రూపాయలు వెచ్చించినా కూడా కొనలేని పరిస్థితి నెలకొందని సామాన్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఏడాదికి ఒకసారి వచ్చే పండుగ కావడంతో పిల్లల సరదా కోసం డబ్బులు ఎక్కువైనా తప్పనిసరి పరిస్థితుల్లో వీటిని కొనుగోలు చేయాల్సి వస్తోందని మధ్యతరగతి వర్గాలు చెబుతున్నాయి.

భూచక్రం బాక్స్‌తో పాటు చిచ్చుబుడ్ల రకాలను ఏరియాలను బట్టి 30 రూపాయల నుంచి 200 రూపాయలు, 50 నుంచి 300 వరకు అమ్ముతున్నారు. ఇక థౌజండ్‌వాలా బాక్స్ 300 రూపాయలు, ఫైవ్ థౌజెండ్‌వాలా బాక్స్ రూ.1200 వరకు ధరలు పలుకుతున్నాయి.

**ఒకే అనుమతితో నాలుగైదు దుకాణాలు**

ఒకే అనుమతితో నాలుగైదు చోట్ల దుకాణాలు పెట్టి నడిపిస్తున్నారు. అవి కూడా జననివాస ప్రాంతాలలో అత్యంత ప్రమాదకరంగా ఎక్కడపడితే అక్కడ ఏర్పాటు చేశారు. సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడంతో వ్యాపారులు సిండికేటుగా ఏర్పడి ప్రజలపై భారం మోపుతున్నారన్న విమర్శలు ఉన్నాయి..

**చర్యలు తీసుకోరేం?**

ఓవైపు ప్రభుత్వాన్ని మోసం చేస్తూ, ట్యాక్స్‌లు తప్పించుకుంటూ, ప్రమాదకరమైన చోట్ల టపాసులు ఏర్పాటు చేస్తూ, ధరలతో ప్రజలను కూడా మోసం చేస్తున్న ఈ దుకాణదారులపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదనేదే ప్రస్తుతం అందరి ముందు ఉన్న ప్రశ్న. ఈ దీపావళికి మార్కెట్లో టపాసుల ధరలు మాత్రం వ్యాపారులు తగ్గించడం లేదు.

**ప్రమాదాలు జరిగినా గుణపాఠం రాదా?**

ఇటీవలనే పలుచోట్ల టపాసులు దుకాణాలు పేలి అగ్ని ప్రమాదాలు సంభవించి జనాలు మరణించిన సంఘటనలు చోటు చేసుకున్నాయి. ఇలాంటి అనుభవాలు జరిగాక కూడా సంబంధిత అధికారులు ఏమాత్రం పట్టించుకోకుండా వీళ్ళని అలాగే వదిలేశారు. నిజంగా తెలియక వదిలేసారా.. లేక దుకాణదారులు వీళ్ళని ఏమైనా మేనేజ్ చేశారా.. అన్న విషయంలో కూడా అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

**పేదోడికి అందని ఆనందం**

ఒకవైపు ఎలాంటి అడ్డు అదుపు లేకుండా పెరుగుతున్న నిత్యావసరాలకు తోడు పండగల సమయాలలో వచ్చే ఇలాంటి వస్తువుల ధరలు కూడా విపరీతంగా పెరుగుతుండడంతో ఏం చేయాలో అర్థం కాని దిక్కుతోచని పరిస్థితిని సామాన్యులు ఎదుర్కొంటున్నారు. ఆనందాలను మిగిల్చాల్సిన దీపావళి చాలామందికి ఆవేదనను మిగులుస్తోంది. వీటి ధరలను అలా ఉంచితే అనుమతి లేకుండా బాణసంచాలు ఎక్కడపడితే అక్కడ అమ్ముతున్న దుకాణదారుల పైన తగిన చర్యలు తీసుకోవాలని, ఇష్టారాజ్యంగా పెంచిన ధరలను తగ్గించి ఎమ్మార్పీ రేట్లకే బాణాసంచా విక్రయాలు జరిగేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.



**స్వీట్లు..పూలు అన్నీ అదే దారి..**

దీపావళి అంటే టపాసులు మాత్రమే కాదు.. లక్ష్మీ పూజలు, మిఠాయిలు, దీపాల వెలుగులు వంటివి ఎన్నో ఉంటాయి. వీటికి కావలసిన పూల ధరలు గాని, నిత్యవసరాలు గాని, స్వీట్ల ధరలు గానీ, చివరికి ప్రమిదల ధరలు కూడా విపరీతంగా పెరిగిపోయాయి. వీటిని కొనుగోలు చేసే పరిస్థితే లేకుండా పోయింది.

రహదారుల మీద ప్రత్యేకంగా వీటిని ఏర్పాటు చేసుకొని కుప్పలుగా పోసి వ్యాపారం చేసే వాళ్ళు అందనంత ఎత్తుకు వీటి ధరలను చేర్చడంతో సామాన్యులకు కనీసం పూలు, మిఠాయిలు కూడా కొనే పరిస్థితి లేదు. కిలో బంతిపూలకు 150 రూపాయలు, కిలో స్వీట్స్



# తహసీల్దార్లు అటు ఇటు

**కొందరు కలెక్టరేట్‌కు, మరి కొందరు మండలాలకు..**

**జిల్లా వ్యాప్తంగా డిప్యుటేషన్‌పై బదిలీలు**

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, అక్టోబరు 19, ప్రభాతవార్త** : మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా పరిధిలో ఉన్న అన్ని మండలాల తహసీల్దార్లను డిప్యూటేషన్‌పై బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. కలెక్టరేట్‌లో పనిచేస్తున్న కొందరు తహసీల్దార్ల, సూపరిండెంట్లను పలు మండలాలకు తహసీల్దార్లుగా బదిలీ చేసినట్లు తెలుస్తోంది. ఆదివారం ఈ విషయం వెలుగులోకి వచ్చింది. అయితే శనివారం రాత్రి వివిధ మండలాల తహసీల్దార్లను డిప్యూటేషన్‌పై జిల్లాలోనే వివిధ మండలాలకు, మరి కొందరిని కలెక్టరేట్‌కు, కలెక్టరేట్‌లో పనిచేస్తున్న కొందరిని మండలాలకు తహసీల్దార్లుగా బదిలీలు చేస్తూ కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేసినట్లు సమాచారం. ఈ బదిలీలకు సంబంధించి వారికి వ్యక్తిగతంగ డిప్యూటేషన్లపై బదిలీ ఉత్తర్వులు జారీ చేసినట్లు, ఆదివారం సెలవు కావటం,




సోమవారం దీపావళి సెలవు ఉండటంతో ముందుగానే మండలాల వారీగ, కలెక్టరేట్‌కు సంబంధించి బదిలీల వివరాలు అందలేదు. జిల్లాలోని అన్ని మండలాల తహసీల్దార్లను డిప్యూటేషన్‌పై బదిలీలు చేస్తూ వారికి వ్యక్తిగతంగ ఉత్తర్వులు ఇవ్వటంతో పూర్తి వివరాలు తెలియని పరిస్థితి ఏర్పడింది. డిప్యూటేషన్‌పై తహసీల్దార్లను మూకుమ్మడిగా అందరిని జిల్లాలోనే డిప్యూటేషన్లపై బదిలీలు చేయటం చర్చనీయాంశంగ మారింది. కొందరు రెండేళ్లు కాగ, మరి కొందరు ఏడాదిన్నర, మరి కొందరు ఏడాదిగ ఆయా మండలాల్లో పనిచేస్తున్నారు.

# పరిహారం ఎప్పుడు?

**పత్తి రైతులకు ఆది నుంచి హంసపాదే**

**పైరు కీలక దశలో దెబ్బతీసిన వర్షాలు**

**ఎకరానికి రూ.50 వేలకు పైగా పెట్టుబడి**

**రెండు నుంచి మూడు క్వింటాళ్లు తగ్గనున్న దిగబడి**

**సగం పెట్టుబడి కూడా తిరిగి రాదని రైతుల ఆవేదన**

**రూ.10 వేలు చొప్పున నష్టపరిహారం ఇస్తామన్న ప్రభుత్వం**

**ధారూరు, అక్టోబరు 19, ప్రభాతవార్త:** పత్తి రైతు పరేషాన్ తెల్ల బంగారంగా పిలువబడే పత్తి పంట రైతులు తెల్లముఖాలు వేసుకునే విధంగా మారింది. కొన్నేండ్లుగా పత్తి పంట సాగు ద్వారా లాభపడుతున్న రైతుకు ఈ ఏడాది నష్టాలు మిగిల్చింది. ధారూర్ మండలంలో నాలుగువేల ఎకరాల్లో సాగుచేశారు. ఆగస్టు నెలలో గంపెడ ఆశలతో సాగుకు శ్రీకారం చుట్టారు. వ్యవసాయ భూములను దున్నడం, విత్తులు నాటటం చకచకా జరిగిపోయాయి. 15 నుంచి 20 రోజుల్లో మొక్క వచ్చింది. ఆ తర్వాత మొక్క ఎదుగుదలకు ఆటంకం రాకుండా రెండు మూడు విడతలుగా కలుపు తీయించారు. అదే సమయంలో అవసరానికి మించి వర్షాలు ఎక్కువగా పడటం మొక్క ఎదుగుదలపై తీవ్రంగా ప్రభావాన్ని చూపించింది. ఒక్కొక్కరికి 350 నుంచి 400 చొప్పున 16 వేల రూపాయలు వరకూ కూలీ చెల్లించి రెండు మూడు విడతలుగా కలుపుతీయించారు. ఆ తర్వాత మొక్కలు బలంగా పెరగటానికి ఎకరానికి రూ.5వేలు చొప్పున ఖర్చుచేసి యూరియా వాడారు. చీడపీడలు సోకుండా క్రిమిసంహారక మందులను ఎకరానికి రూ.2500 చొప్పున ఖర్చుచేసి పిచికారీ చేయించారు. పూత దశలో పత్తికాయ బలంగా మంచి దిగుబడి రావటానికి పొటాష్ వంటి వాటికోసం మరికొంత వెచ్చించారు. ఇంతచేసి.. మరికొద్ది కాలంలో దిగుబడి చేతికి వస్తుందని ధీమాతో ఉన్న తరుణంలో కురిసిన భారీ వర్షాలు రైతుల వెన్నువిరిచాయి.

మండల పరిధిలోని నాగారం, మోమిన్ కుర్ద్, మోమిన్ కలాన్, రాజాపూర్, అంతరం, గురుదోట్ల

మిగతా 2లో





# మరో ఐదు రోజులు ఛాన్స్

**మద్యం టెండర్లకు గడువు పెంపు- రెండేళ్ల క్రితం 2637 అప్లికేషన్లు**

**ప్రస్తుతం 1735 దరఖాస్తులు - ఆఖరు తేదీ ఈనెల 23**

**ప్రభాతవార్త, వికారాబాద్ జిల్లా ప్రతినిధి** : మద్యం టెండర్లపై ప్రభుత్వ అంచనాలు తలకిందులు అయ్యాయి. ఊహించిన దానికంటే తక్కువ దరఖాస్తులు రావడం అధికారులను కలవరపెడుతోంది. రెండేళ్ల క్రితం వచ్చిన టెండర్ల కంటే 35 శాతం తక్కువగా రావడం గమనార్హం. వారం రోజుల క్రితం మద్యం టెండర్ల ప్రక్రియ ప్రారంభమైంది. వికారాబాద్ జిల్లాలో 59 దుకాణాలకు టెండర్లు పిలిచారు. ఈనెల 18 నాటికి గడువు ముగించడంతో మొత్తం 1735 దరఖాస్తులే వచ్చాయి. రెండేండ్ల క్రితం 2637 టెండర్లు వచ్చాయి. అప్పటి టెండర్లతో పోల్చితే 65.79 శాతమే వచ్చాయి. దాంతో ఖంగుతిన్న ప్రభుత్వం టెండర్ల గడువునను మరో ఐదు రోజులకు పెంచేసింది. దీపావళి కారణంగా వ్యాపారులు ముందుకు రావడం లేదని ఈనెల 23 నాటికల్లా టెండర్లు వేయాలని గడువు ఇచ్చారు. రెండేండ్ల క్రితం టెండరు ధరావతు రూ.2లక్షలు ఉండగా ఈసారి రూ.3 లక్షలకు పెంచారు. ప్రతి టెండర్‌పై అదనంగా రూ.లక్ష పెరగడమే కాకుండా వైన్స్ నిర్వహణ మూడేండ్ల కాలపరిమితి ఉంటుందని భావించినా ఎప్పటిలాగే రెండేళ్లకే పరిమితం చేశారు. దానివల్ల నిరుత్సాహ పడిన వ్యాపారులు టెండర్లకు దూరంగా ఉన్నారు. ఇటీవల అధికారులు పదేపదే పాత దరఖాస్తుదారులకు మెసేజ్‌లు పంపించినా ఈ ప్రయోగం ఫలించలేకపోయింది. జిల్లాలో ఉన్న 59 షాపులలో 9 ఎస్సీలకు, 6 గౌడ్ కులస్తులకు, రెండు ఎస్టీలకు రిజర్వు చేశారు. మిగిలినవన్నీ జనరల్ కేటగిరీ కింద ఎవరైనా దరఖాస్తులు చేసుకోవచ్చని సూచించారు. మొదటి వారంరోజుల పాటు 1044 టెండర్లు మాత్రమే వచ్చాయి. చివరి రోజైన శనివారం 691 టెండర్లు వేశారు. అత్యధికంగా వికేబీ030 షాపు నెంబర్‌కు 62 టెండర్లు వచ్చాయి. ప్రస్తుతం వేసిన టెండర్లలో చాలావరకు సిండికేట్ పరిధిలోనే ఉన్నాయి. ఒక్కో వ్యాపారి పరిధిలో 20 నుంచి 90 దరఖాస్తుల వరకు వేయించారని సమాచారం. ఈ సిండికేట్ వ్యాపారి పరిధిలో ఎన్ని షాపులు వచ్చినా మిగిలిన వారందరినీ భాగస్వామ్యంగా

మిగతా 3లో




# పాదచారులకు దారేది..?

**ప్రాణాలు పోతున్నా పట్టించుకోని ఆర్అండ్‌బి అధికారులు**

# దీపావళి కొనుగోళ్లతో మార్కెట్ కిటకిట

**ఘట్‌కేసర్, అక్టోబర్ 19, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్‌లో దీపావళి కొనుగోళ్లతో మార్కెట్ రద్దీగా మారింది. దీపావళి సందర్భంగా ప్రజలు పండుగకు అవసరమైన అన్ని రకాల సామాగ్రిని కొనుగోలు చేస్తున్నారు. పట్టణంలో రహదారిపై పెద్ద సంఖ్యలో దుకాణాలు వెలిశాయి. పూజాసామాగ్రి, బంతి, చామంతిపూలు, గుమ్మడి కాయలు, కొబ్బరికాయలు, బాణాసంచా, పండ్లు, బొమ్మలు, అరటికొమ్మలు, మామిడిఆకులు, మిఠాయి, వివిధ రకాల ప్రమిదల విక్రయాలు జోరుగా జరుగుతున్నాయి. పండుగ కొనుగోళ్లతో పట్టణమంతా కిటకిటలాడుతుంది. సోమ, మంగళవారం దీపావళి జరుపుకుంటున్న సందర్భంగా ఇళ్లు, దుకాణాలకు, భవనాలకు రంగు వేసి విద్యుత్ దీపాలతో అలంకరించారు. ప్రజలు ఇళ్లలో శ్రీసత్యనారాయణస్వామివ్రతాలు, లక్ష్మీదేవిపూజలు, కేదారగౌరీ నోములు, బొమ్మలకొలువులను భక్తి, శ్రద్దలతో నిర్వహించు కునేందుకు ఏర్పాట్లు చేసుకున్నారు. వ్యాపారులు దుకాణాల్లో లక్ష్మి పూజలు చేస్తున్నారు. అమావాస్య రెండు రోజులు ఉండటంతో పలు చోట్ల సోమవారం మరికొందరు మంగళవారం దీపావళి జరుపుకునేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. అనుమతి లేకుండా కొందరు బాణాసంచా విక్రయాలు జరుపుతున్నారు. పండుగ సందర్భంగా పూలు, పండ్ల వ్యాపారులు ధరలు పెంచి అమ్మకాలు సాగిస్తున్నారు.



ఘట్‌కేసర్‌లో దీపావళి సామాగ్రి అమ్మకాలు జరుపుతున్న దృశ్యం



మహాపాదయాత్రకు బయలుదేరుతున్న అయ్యప్ప స్వాములు

## శబరిమలకు స్వాముల మహాపాదయాత్ర

**ఘట్‌కేసర్, అక్టోబరు 19, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ నుంచి అయ్యప్పస్వాములు శబరిమలకు బయలుదేరారు. ఘట్‌కేసర్ మున్సిపల్ శివారెడ్డిగూడలోని శ్రీధర్మశాస్త్ర సేవాసమితి కార్యనిర్వహణ కమిటీ ఆధ్వర్యంలో స్వాములు శమరిమలకు పలువురు స్వాములు పాదయాత్ర చేపట్టారు. శ్రీప్రసన్నవీరాంజనేయ-మల్లిఖార్జునస్వామి దేవాలయంలో స్వాములు ప్రత్యేక పూజలు చేసి గురుస్వామి ద్వారా ఇరుముడి పుచ్చుకొని స్వామియే శరణం అయ్యప్ప అనే శరణుఘోషతో వెళ్లారు. స్వాములు అజయ్, సంతోష్‌కుమార్, నరేశ్, సాయితేజ, అభినవ్‌లు దీక్ష పూర్తి చేసుకొని అయ్యప్పస్వామి దర్శనం కోసం శబరిమలకు మహాపాదయాత్ర బయలుదేరారు. సన్నిధానం గురుస్వాములు వారికి వీడ్కోలు పలికి అయ్యప్ప ఆశీస్సులతో పాదయాత్ర విజయవంతంగా పూర్తి చేయాలని ఆకాంక్షించారు.

## శ్రీశైలంకు అక్షరనేత్రం అవార్డు ప్రధానం

**ఘట్‌కేసర్, అక్టోబరు 19, ప్రభాతవార్త:** : ఘట్‌కేసర్ మున్సిపల్ అంకుశాపూర్‌కు చెందిన జర్నలిస్ట్ పిట్టల శ్రీశైలంకు మానస వికాస రచనలు సంస్థ ద్వారా అక్షరనేత్రం అవార్డును ప్రధానం చేశారు. ఉమ్మడి వరంగల్ జిల్లా ఆరేపల్లిలో మానవ వికాస రచనలు సంస్థ సీనియర్ జర్నలిస్ట్ నాగబెల్లి జితేందర్ రచించిన ఆరేపల్లి మట్టిబిడ్డలు పుస్తకావిష్కరణ సందర్భంగా వివిధ రంగాలకు చెందిన వారికి అవార్డులను అందజేశారు. తొలితరం జర్నలిస్టు వరంగల్ వాణి ఎడిటర్ మడభూషి ఎంఎస్ ఆచార్య పేరు మీద ఘట్‌కేసర్ అంకుశాపూర్‌కు చెందిన జర్నలిస్ట్ శ్రీశైలంకు ఆంధ్రజ్యోతి మాజీ ఎడిటర్ కె.శ్రీనివాస్ చేతుల మీదుగా అక్షరనేత్రం అవార్డును అందజేశారు. ఈకార్యక్రమంలో ప్రజావాగ్గేయకారులు ఎమ్మెల్సీ గోరేటి వెంకన్న, వరంగల్ జడ్పీమాజీ చైర్మన్ సమ్మారావు, ఆరేపల్లి కార్పొరేటర్ జున్ను శోభారాణి, ప్రముఖ కవులు పొట్లపల్లి శ్రీనివాస్‌రావు, అన్వర్, వల్లంపట్ల నాగేశ్వర్‌రావు, ఘంట రామిరెడ్డి, సంగంరెడ్డి, పృధ్వీరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల్ విద్యాసంస్థను కాపాడాలి

### పూర్వవిద్యార్థి అంకం సురేశ్‌కుమార్



గురుకుల్‌లో సమావేశమైన అఖిలపక్ష నాయకులు, పూర్వవిద్యార్థులు

**ఘట్‌కేసర్, అక్టోబరు 19, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్‌లోని గురుకుల్ విద్యాసంస్థ పరిరక్షణ కోసం రాజకీయాలకు అతీతంగా పోరాటం చేయాలని నిర్ణయించారు. గురుకుల్‌లోని బన్సీలాల్‌వ్యాస్‌జీ ధ్యాన మందిరం ఆవరణలో ఆదివారం పూర్వవిద్యార్థి అంకం సురేశ్‌కుమార్ అధ్యక్షతన సమావేశం జరిగింది.
ఈసందర్భంగా మాజీ ప్రజాప్రతినిధులు, అఖిలపక్ష నాయకులు, పూర్వ విద్యార్థులు హాజరై పలు అంశాలపై చర్చించారు. గురుకుల్ అభివృద్ధికి తీసుకోవాల్సిన కార్యాచరణ కోసం గురుకుల్ విద్యాసంస్థ పరిరక్షణ సమితి (జిపిఎస్)ను ఏర్పాటు చేశారు. పాఠశాల, కళాశాలను సక్రమంగా నిర్వహించి విద్యార్థులకు మెరుగైన విద్యాబోధన చేసేందుకు దేవాదాయశాఖ నుంచి గురుకుల్ ట్రస్ట్‌ను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని వారు డిమాండ్ చేశారు. మాజీ ఎంపిపిలు బండారి శ్రీనివాస్‌గౌడ్, ఏనుగు సుదర్శన్‌రెడ్డి, సహకార సంఘం చైర్మన్ సింగిరెడ్డి రాంరెడ్డి, జేఏసీ కన్వీనర్ మారం లక్ష్మారెడ్డి, మాజీ సర్పంచ్ వేముల సంజీవగౌడ్, మాజీ ఎంపిటిసి మేకల నర్సింగ్‌రావు, న్యాయవాధి కొమ్మిడి రాఘవరెడ్డి, బిజెపి మున్సిపల్ అధ్యక్షులు కొమ్మిడి మహిపాల్‌రెడ్డి, షేడ్ సంస్థ వ్యవస్థాపకులు కడప ఈశ్వర్, రిటైర్డ్ అధ్యాపకులు, పూర్వవిద్యార్థులు, నాయకులు పాల్గొన్నారు.




## దీపావళిని ప్రజలంతా సంతోషంగా జరుపుకోవాలి

### మేడ్చల్ జిల్లా కలెక్టర్ మనుచౌదరి

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, అక్టోబరు 19, ప్రభాతవార్త:** మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా ప్రజలు దీపావళి పండుగను సంతోషంగా జరుపుకోవాలని మేడ్చల్ జిల్లా కలెక్టర్ మనుచౌదరి సూచించారు. ఆదివారం ఆయన పేర్కొంటూ దీపావళి పండుగను ప్రజలు ఆనందోత్సవాల మధ్య ఘనంగా జరుపుకోవాలని జిల్లా ప్రజలకు దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. దీపావళి పండుగ ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలని, ప్రజల జీవితాల్లో మంచిని తీసుకరావటం వారిలో వెలుగులు నింపాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. దుష్టశక్తులపై దైవశక్తి సాధించిన విజయానికి ప్రతీకగా దీపావళి పండుగను జరుపుకుంటామని, అదే విధంగా ప్రజలు భాణసంచాలు పేల్చటం విషయంలో పిల్లల పట్ల పెద్దలు అప్రమత్తంగా ఉండాలని దీపావళి రోజున లక్ష్మిపూజలు చేసి ప్రతి ఒక్కరు ఆనందంగ గడపాలని కలెక్టర్ మనుచౌదరి సూచించారు.



మేడ్చల్ జిల్లా కలెక్టర్ మనుచౌదరి

## బిసిలకు రిజర్వేషన్లు దక్కే వరకూ పోరాటం చేస్తాం

### బిసి సంఘం జాతీయ అధ్యక్షున్ని కలిసిన రాష్ట్ర కార్మిక సేవా సంఘం అధ్యక్షులు

**శామీర్‌పేట, అక్టోబరు 19, ప్రభాతవార్త:** తెలంగాణ బిసి బందు విజయవంతం కావటంతో బిసి సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్‌గౌడ్‌ను మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించినట్లు రాష్ట్ర బిసి కార్మిక సేవా సంఘం అధ్యక్షులు డాక్టర్ రమేశ్‌గౌడ్ తెలిపారు. ఆదివారం ఉదయం శామీర్‌పేట నుంచి నగరంలోని ఆయన నివాసంకు వెళ్లి మర్యాదపూర్వకంగా కలిసినట్లు రమేశ్‌గౌడ్ వివరించారు. తెలంగాణ బిసిలకు 42శాతం బిసిలకు రిజర్వేషన్లు అమలు చేసే వరకు పోరాటం ఆగదని జాతీయ అధ్యక్షులు తెలిపినట్లు, తాము కూడ బిసిలకు న్యాయబద్దంగ చట్టబద్దంగా రిజర్వేషన్లు దక్కే వరకు పోరాటం చేస్తామని తెలిపినట్లు ఉద్యమంలో తాము పాల్గొనటం జరుగుతుందని అన్నారు.



## సమాజహితం కోసం పట్టభద్రులు సేవలందించాలి




విద్యార్థులకు పట్టాలు అందజేస్తున్న విద్యాసంస్థల చైర్మన్ లావు రత్తయ్య

**ఘట్‌కేసర్, అక్టోబరు 19, ప్రభాతవార్త:** ఉన్నత విద్యను పూర్తి చేసిన పట్టభద్రులు దేశం కోసం పనిచేయాలని జెఎన్‌టియుహెచ్ రిజిస్ట్రార్ వెంకటేశ్వరరావు అన్నారు. ఘట్‌కేసర్ మున్సిపల్ విజ్ఞాన్ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో జరిగిన గ్రాడ్యుయేషన్ డే, వీడ్కోలు కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొని ప్రసంగించారు. ఏరోనాటికల్ సొసైటీ ఆఫ్ ఇండియా అధ్యక్షులు డాక్టర్ జి.సతీశ్‌రెడ్డి, విజ్ఞాన్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, సీఈఓ బోయపాటి శ్రావణ్, ప్రిన్సిపాల్ డాక్టర్ అప్పారావునాయుడులు మాట్లాడారు. పూర్వవిద్యార్థులు గ్రాడ్యుయేషన్ డే పట్టా అందుకొని తల్లిదండ్రులు సంతోషాన్ని వ్యక్తం చేశారు. వివిధ అంశాలల్లో, డిగ్రీలో ఎక్కువ మార్కులు సాధించి ప్రతిభను చాటిన విద్యార్థులకు నగదు పారితోషకంతో పాటు ప్రశంసాపత్రాలను అందజేశారు. ఈసందర్భంగా విద్యార్థులు నిర్వహించిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి. విద్యార్థులు కింది స్థాయి నుంచి వచ్చారని తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తేరిగి వారు మీరు ప్రయోజకులైన తర్వాత కష్టాన్ని వాళ్ల ఋణాన్ని తీర్చుకోవాలని చైర్మన్ అన్నారు. చిన్న ఉద్యోగాలకే పరిమితం కాకుండా ప్రతిఒక్కరూ ఎన్నో అవకాశాలను ఎన్నో పథకాలఉ వస్తున్నాయని ఇంటర్‌ప్రినర్‌గా కంపెనీలు స్థాపించి కొంతమందికి ఉపాధి కల్పించేవిధంగా తయారు కావాలని ఆయన సూచించారు.




## బిసి రిజర్వేషన్‌కు అడ్డంకి బిజెపి ప్రభుత్వం

**జిల్లేడు చౌదరిగూడెం,అక్టోబరు ,19 (ప్రభాతవార్త):** బిసి ల 42శాతం రిజర్వేషన్స్ అమలు కాకపోవడానికి బిజెపి ప్రభుత్వం కారణమని సిపిఐ జిల్లా కార్యదర్శి జాతీయ కౌన్సిల్ సభ్యులు పాలమాకుల జంగయ్య అన్నారు. ఆదివారం జిల్లేడు చౌదరిగుడ మండలంలో సిపిఐ విస్తృత కౌన్సిల్ సమావేశాన్ని తూంపల్లి చౌరస్తా లోని సిపిఐ మండల కార్యాలయంలో నిర్వహించారు. మండల కార్యదర్శి జిల్లెల్ల వెంకటేష్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన జంగయ్య మాట్లాడుతూ బిసిలను మోసం చేస్తున్నది హక్కులను కాలరాస్తున్నది బిజెపి ప్రభుత్వమేనని ఆయన మండిపడ్డారు. నాడు వీపీ సింగ్ ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు మండల కమిషన్ ఏర్పాటు చేస్తే దాన్ని వ్యతిరేకంగా ఎల్ కే అద్వానీ దేశవ్యాప్తంగా ప్రచార యాత్ర చేపట్టి దాని అమలు కాకుండా నిలుపుదల చేయించాడన్ని నేడు రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం బిసిల కోసం 42 రిజర్వేషన్స్ అమలు చేయాలని అసెంబ్లీలో బిల్లు పెట్టి గవర్నర్ ఆమోదం కోసం పంపితే గవర్నర్ , రాష్ట్రపతి ఆమోదానికి పంపితే రాష్ట్రపతి ఆమోదించడం లేదని అన్నారు. రిజర్వేన్లను నరేంద్ర మోడీ ప్రభుత్వం అమలు కాకుండా నిలుపుదల చేసిందని ఇది జగమెరిగిన సత్యం అని ఆయన తెలిపారు. పేరుకే బిసి ప్రధానమంత్రి కానీ ఆయన పరిపాలన అంతా ఆర్ఎస్ ఎస్ కనుసనలోసాగుతుందని ఆయన పెర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా 9వ షెడ్యూల్ చేర్చి జీవో విడుదల చేసి అమలు పరచాలని చూసిన బిసిలకు అది ఆశగానే మారిందని అందుకోసమే నిన్న రాష్ట్ర బంద్ బిసి సంఘాలు పిలుపునిచ్చాయని దానికి సిపిఐ పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటించిందని అన్నారు. భవిష్యత్తులో బిజెపి .ఆలంబిస్తున్న విధానాలపై క్షేత్రస్థాయిలో ప్రజలకు అర్థమయ్యే విధంగా పార్టీ శ్రేణులు తెలియజేయాలని ఆయన తెలిపారు. రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిందని అందులో కొన్ని మాత్రమే అమలు అవుతున్నాయని మిగతావి అమలు కావడం కోసం పార్టీ పరంగా పోరాటాలు నిర్వహించాలని ఆయన కార్యకర్తలు పిలుపునిచ్చారు. సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యులు బుద్దుల జంగయ్య మాట్లాడుతూ కాంట్రాక్టు బేసిక్‌లో పనిచేస్తున్న కార్మికులకు వేతనాలు రావడం లేదని పండుగల పూట పస్తులు పెడుతుంది కాంగ్రెస్ ప్రభుత్వం అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామపంచాయతీ కార్మికులకు మూడు నెలలుగా వేతనాలు రావడం లేదు రిటైర్మెంట్ అయినా టీచర్లకు ఆయాలకు బెనిఫిట్స్ లేవు ఇక ఆశ వర్కర్ల పరిస్థితి అలాగే ఉంది ఏ రంగ కార్మికులను చూసుకున్న ఆగమ్య గోచరంగా ఉందని పెర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ కొందుర్గు మండల కార్యదర్శి భాగళ నరసింహ, జిల్లేడు చౌదరిగుడా మండల సహాయ కార్యదర్శులు కాళ్ల పురం బాలరాజ్, ఎండి షబ్బీర్, మండల కార్యవర్గ సభ్యులు వీరేశం, గోపాల్ ,అనిత, అనంత, ఎం కృష్ణ మండల కౌన్సిల్ సభ్యులు పద్మ, రమేష్ ,సి యాదయ్య ,రత్నయ్య ,జి యాదయ్య జంగయ్య తదితరులు పాల్గొన్నారు.



జంగయ్య

## 42 శాతం రిజర్వేషన్ల కోసం పోరాటం ఆగదు

**ఘట్‌కేసర్, అక్టోబరు 19, ప్రభాతవార్త:** : బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు వచ్చేవరకు పోరాటం కొనసాగుతుందని జాతీయ బిసి సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్-మాజీ వార్డుసభ్యులు బింగి యుగంధర్‌గౌడ్ స్పష్టం చేశారు. ఘట్‌కేసర్‌లో ఆదివారం ప్రబుద్ధభారత్ ఇంటర్నేషనల్ సంస్థ ఆధ్వర్యంలో అంబేద్కర్ ఆలోచనా విధానాన్ని ప్రజలలోకి తీసుకువెళ్లడానికి 236వ వారం నిత్యపూల మాళ కార్యక్రమం నిర్వహించారు. ఎదులాబాద్ మాజీ వార్డుసభ్యులు యుగంధర్‌గౌడ్ విచ్చేసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాళ వేసి నివాళులు అర్పించారు. పీబీఐ మేడ్చల్ జిల్లా సమన్వయకర్త ఎం.అరుణ్‌కుమార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ దేశప్రజలకు రిజర్వేషన్లు కల్పించిన చూపిన మహానేత అంబేద్కర్ అని కొనియాడారు. దళిత, వెనుకబడిన వర్గాల కోసం అంబేద్కర్ ఎంతగానో కృషి చేశారని కొనియడారు. మహనీయుల ఆలోచనా విధానాన్ని ముందుకు తీసుకువెళ్లడం గొప్ప విషయమని ప్రతివారం నిత్యపూల మాళ కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమన్నారు. భారత రాజ్యాంగ పీఠికపై అందరూ ప్రమాణం చేశారు. ఈకార్యక్రమంలో మేకల దాసు, ఎం.బాల్‌రాజ్, యూసుఫ్, బాలయ్య, సత్యం, రవీందర, అంజయ్య, సురేశ్‌గౌడ్, జగదీష్, కృష్ణంరాజు, శ్రీరామ్, నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.



అంబేద్కర్‌కు నివాళులు అర్పించిన యుగంధర్‌గౌడ్, అరుణ్‌కుమార్

## శాస్త్రీయ ఆలోచనలతో సృజనాత్మకతను పెంపొదించాలి

**ఘట్‌కేసర్, అక్టోబరు 19, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మున్సిపల్ అంకుశాపూర్‌లోని తెలంగాణ సాంఘిక సంక్షేమ మహిళా గురుకుల డిగ్రీ కళాశాల (బుద్వేల్)లో సైనెక్స్ 2025 వేడుక ఘనంగా జరిగింది. సైన్స్ అండ్ టెక్నాలజీ పేరుతో రెండు రోజుల పాటు నిర్వహించిన శాస్త్రీయ, సాంకేతిక ఉత్సవంలో విద్యార్థుల్లో శాస్త్రీయ ఆలోచనా, సృజనాత్మకను పెంపొందించడమే లక్ష్యంగా ఉత్సవం కొనసాగుతుంది. విబిఐటి కళాశాల సీఎస్ఈ విభాగాధిపతి ప్రొఫెసర్ డాక్టర్ రాజుదారి పాల్గొని 'జనరేటివ్ ఎఐ-సైన్స్ అండ్ టెక్నాలజీ భవిష్యత్తును మలుస్తోంది' అనే అంశంపై కీలక ప్రసంగం చేశారు. నూతన సాంకేతికతలు విద్యా, పరిశోధనా రంగాలపై చూపుతున్న ప్రభావాన్ని విశదీకరించారు. కార్యక్రమంలో సైన్స్ ఎగ్జిబిషన్, సైన్స్, టెక్నాలజీ క్విజ్ ఎఐ ఎ బూన్ ఆర్థ్రైపై జెలలెం (జస్ట్‌ఎమినిట్) అలాగే కోడింగ్ పోటీ కోథెథాన్ వంటి పలు పోటీలను విద్యార్థుల ప్రతిభను వెలుగులోకి తెచ్చాయి. ఈకార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ సిహెచ్.శారద, వైఎస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పి.ప్రసన్నలక్ష్మి, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## దున్నేవానిదే భూమి-గీసే వానిదే చెట్టు

### అనే నినాదంతో గీతకార్మికులు ముందుకు

### ..రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డిజి సాయిలుగౌడ్

**శామీర్‌పేట, అక్టోబరు 19, ప్రభాతవార్త:** దున్నేవానిదే భూమి-గీసే వానిదే చెట్టు అనే నినాదంతో గీతకార్మికులు ముందుకు వెళ్లటానికి తెలంగాణ సాయుధపోరాట యోధుడు మాజీ ఎంపి స్వర్గీయ ధర్మబిక్షంను ఆదర్శంగ తీసుకుని ముందుకు సాగుతున్నట్లు రాష్ట్ర గీతపనివారల సంఘం ప్రధాన కార్యదర్శి డిజి సాయిలుగౌడ్ పేర్కొన్నారు. ఆదివారం శామీర్‌పేట గీతపనివారల సంఘం వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా ఆయన గీతపనివారల సంఘం పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గీతపనివారల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డిజి సాయిలుగౌడ్ మాట్లాడుతూ 1957సంవత్సరం అక్టోబరు 19వ తేదీన ఉమ్మడి రాష్ట్ర గీతపనివారల సంఘంను మాజీ ఎంపి స్వర్గీయ ధర్మబిక్షం గీతకార్మికుల హక్కుల సాధన కోసం స్థాపించారని అన్నారు. 68వ వ్యవస్థాపక దినోత్సవంను జరుపుకోవటం జరిగిందన్నారు. గీతకార్మికుల శ్రేయస్సు,సంక్షేమం కోసం గీతపనివారల సంఘం పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో డిజి నాగరాణి, నరేంద్రప్రసాద్, టి.మహేశ్‌గౌడ్, మల్లికా,నవీన్,సృషి, మురళి,కృష్ణ,తదితరులు పాల్గొన్నారు.





# షాపుల మధ్య దూరమేది?




(మొదటి పేజీ తరువాయి)

జనాలు తిరిగే చోట,రాజీవ్‌రహదారి పక్కన ముందునే పటాకులు షాపులు ఏర్పాటు చేశారు. వాహనాల పార్కింగ్ కూడ 10మీటర్ల దూరంలో ఉండేలా ఏర్పాటు చేయాల్సి ఉన్నప్పటికీ ఈ నిబంధనలు మాత్రం తూంకుంటలో కనిపించటం లేదని తెలుస్తుంది. తూంకుంటలో మాత్రం మున్సిపాల్టీ ఆఫీస్ ఉన్నా రాజీవ్‌రహదారికి పక్కనే పటాకులు షాపులు ఏర్పాటు చేయటం జరిగింది. ప్రజలకు ఇబ్బంది కలుగకుండ ప్రమాదాలు జరగకుండ ఉండేలా గ్రామానికి శివారులో ఖాళీ స్థలంలో, లేదా గ్రామం మధ్యలో ఖాళీ స్థలంలో ఏర్పాటు చేసినా బాగుండేదని పలువురు వాపోతున్నారు.

అయితే ఫైర్, పోలీస్ సంబంధిత అధికారులు అవగాహన కల్పించినప్పటికీ పటాకుల షాపులు మాత్రం రోడ్ల పక్కనే ఏర్పాటు చేయటం జరిగిందని, మరీ సంబంధిత అధికారుల పర్యవేక్షణపై ఈ విషయం ఆధారపడి ఉంటుందని చెప్పవచ్చు. పటాకుల షాపులకు అందుబాటులో నీటి వసతి, ఫైర్ సేఫ్టీ గ్యాస్ కిట్లు ఉండాల్సి ఉంది. స్పార్క్ టూల్స్, వెల్డింగ్‌షాపులు, హోటల్స్,ఫాస్ట్ ఫుడ్ వద్ద మంటలు వచ్చె అవకాశాలు ఉంటాయని, ఆ ప్రదేశాలకు దూరంగ పటాకుల దుఖాణాలు ఉండాలని ఫైర్, పోలీస్ సంబంధిత అధికారులు నిర్వాహకులకు అవగాహన కల్పించారు. అసలు పటాకుల షాపులు ఎక్కడ ఏర్పాటు చేయాలి అనే విషయం నిర్వాహకులు పట్టించుకోకపోవటం, అనుమతులు తీసుకున్న షాపుల వారు కూడ నిబంధనలు పాటించటం లేదన్న విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ఏది ఏమైనా ప్రమాదాలు జరగకుండ పటాకుల షాపులు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులు తగు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు. శామీర్‌పేట, మూడుచింతలపల్లి మండలాల్లోనూ,తూంకుంట మున్సిపాల్టీ పరిధిలోని కొన్ని గ్రామాల్లో ఏర్పాటు చేసిన పటాకుల షాపుల వద్ద కూడ ప్రమాదాల నివారణకు తగు ఏర్పాట్లు పరిశీలించాలని సంబంధిత అధికారులను పలువురు కోరుతున్నారు.




# పరిహారం ఎప్పుడు?

(మొదటి పేజీ తరువాయి)

కుమ్మరి పల్లి, గట్టే పల్లి, నాగసముందర్, రాంపూర్ తండా తదితర గ్రామాల్లో పత్తి పంట నేలపాలయ్యింది. అయితే కేవలం 700 ఎకరాల్లో 700 ఎకరాలు పంట నష్టం జరిగిందని వ్యవసాయశాఖ అధికారులు ప్రభుత్వానికి నివేదికలు పంపారు.

**దిగుబడి తగ్గి దిగాలు**

గత ఏడాది ఎకరానికి 9 నుంచి 11 క్వింటాళ్ల వరకూ పత్తి దిగుబడి రాగా ఈ ఏడాది ప్రతికూల వాతావరణ పరిస్థితుల కారణంగా 7 నుంచి 8 క్వింటాళ్లు మాత్రమే వస్తుందని రైతులు చెబుతున్నారు. గత ఏడాది క్వింటాలు రూ.9 వేల వరకూ ధర పలికింది. ఈ ఏడాది ప్రభుత్వం మద్దతు ధర రూ.8 వేల వరకూ ప్రకటించినా పత్తి నల్లబారటం తేమశాతం అధికాంగా ఉండటంతో ఎంత వరకూ ధర వస్తుందనేది ప్రశ్నార్థకమేనని చెబుతున్నారు. నల్లరేగడి నేలలో పత్తి కాయలు పరిపక్వతకు రావడం కాస్త ఆలశ్యమవుతుందని, ఎర్రరేగడి నేలల్లో ప్రస్తుతం కాయతీతకొచ్చిందని రైతులు తెలిపారు.

**పరిహారం కోసం నిరీక్షణ**

భారీ వర్షాల కారణంగా దెబ్బతిన్న పంటలకు ఎకరానికి రూ.10 వేల చొప్పున నష్ట పరిహారం చెల్లిస్తామని ప్రభుత్వం ప్రకటించింది. అయితే ఇంత వరకూ నిధులు మంజూరు కాకపోవడంతో రైతుల్లో ఆందోళన వ్యక్తమవుతోంది.

ఎకరానికి రూ.50 వేల నుంచి రూ.60 వేల వరకూ ఖర్చు చేశామని సగానికి సగం పెట్టుబడి కూడా దక్కేలా లేదని వాపో తు న్నారు. ఇప్పటికైనా ప్రజప్రతినిధులు స్పందించి ప్రభు త్వం నుంచి నష్టపరిహారం అందేలా చూడాలని పలు గ్రామాల రైతులు కోరుతున్నారు.

## మణికొండలో సిస్టాపాఠశాల ప్రారంభం

**నార్సింగి, అక్టోబర్ 20 ప్రభాతవార్త :** మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని గోల్డెన్ టెంపుల్ సమీపంలో "సిస్టా ఇంటర్నేషనల్ ప్రీ స్కూల్"ను ఆదివారం తెలుగు సినీ హీరో శివాజీ, హాస్య నటులు బ్రహ్మానందం, ఆలీ, రఘు బాబు, ప్రవీణ్, జైల్ సూపరింటెండెంట్ దామర్ల కాళిదాసు, హీరోయిన్‌లు ఎస్తర్, దివిలు ప్రారంభించారు.









# కనకమా.. కనికరించుమా

(మొదటి పేజీ తరువాయి)

మొత్తం 620 బంగారం దుకాణల్లో గత సంవత్సరం రూ.66కోట్లు అమ్మకాలు జరిగినట్లు ప్రాథమిక సమాచారం. ఈ సంవత్సరం జిల్లా వ్యాప్తంగా రూ.40కోట్ల నుండి రూ.45 కోట్ల వరకే బంగారం అమ్మకాలు కొనుగోలు జరిగే అవకాశాలున్నాయని సమాచారం.

**బంగారం అసోసియేషన్ అధ్యక్షులు జి.ఆశారాం అభిప్రాయం.**



రంగారెడ్డి జిల్లా దేవరకొండ ప్రాంతాల బంగారం, ఫాన్ బ్రోకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు జి. ఆశారాం ప్రభాతవార్తతో మాట్లాడుతూ...గత సంవత్సరంతో పోలిస్తే బంగారం అమ్మకాలు పడిపోవడానికి ప్రదాన కారణం ,బంగారం పెరగడానికి కారణమని ఆయన అబిప్రాయపడ్డారు. అర్బన్, రూరల్ ప్రాంతాల్లో బంగారం అమ్మకాలు ఈసారి అతంతమాత్రంగానే ఉన్నాయని, దీనికి ప్రధాన కారణం రూ.67వేలు నుండి రూ.75వేల వరకు ఉన్న ధర ఈసారి రూ.1లక్ష30వేలు చేరుకోవడంతో బంగారం కొనడానికి చాలా మంది పెద్దగా ఆసక్తి కనబర్చడం లేదన్నారు. అవసరమున్నవాళ్లు మాత్రం పెళ్లీళ్లు, ఇతర శుభకార్యాలకు మాత్రం బంగారం మాత్రం కొంటున్నప్పటికి అనుకున్నంత స్థాయిలో బంగారం అమ్మకాలు జరగడం లేదని ఈ సంవత్సరం కోట్లాది రూపాయల వ్యాపారం నిలిచిపోయిందని ఆయన కొంత ఆవేదన వ్యక్త పరిచారు. దీనికి ప్రధాన కారణం ధరల పెరగడం ఒకెత్తు అయితే ప్రతి 10,15 ఏళ్లకు ఒకసారి దేశవ్యాప్తంగా లేదా ప్రపంచ వ్యాప్తంగా ఆర్తికమాద్యం(ఎకనామికల్) ఇలాంటి పరిస్థితుల వల్ల వస్తుందన్న అభిప్రాయాన్ని ఆశారాం ఏకీభవించారు.

# మరో ఐదు రోజులు ఛాన్స్

(మొదటి పేజీ తరువాయి)

చేర్చుకుంటారు. దరఖాస్తులు మాత్రం వ్యక్తిగతంగా వేసినా ఫలానా వ్యాపారి సిండికేట్ పరిధిలో ఉన్నట్లు ముందుగా ఒప్పందం కుదర్చుకుంటారు. దానివల్ల లక్కీ డ్రాలో షాపు దక్కకున్నా సంబంధిత సిండికేట్‌లో ఒకటి, రెండు షాపులు వస్తే చాలు.. అందులో వాటాలు ఉంటాయి. ఇది జగమెరిగిన సత్యం. గతంలో ఒక్కో సిండికేట్ వ్యాపారి వెయ్యి వరకు టెండర్లు వేయించినట్లు ప్రచారం చేసుకున్నారు. కానీ వాస్తవానికి ఐదారు వందల దరఖాస్తులు కూడా వేయకుండా మోసం చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. వారికి లక్కీగా వచ్చిన షాపుల నుంచి వెయ్యి మందికి వాటాలు ఇస్తున్నట్లు చెప్పుకొని లబ్ధిపొందినట్లు తెలిసింది. ఇదంతా గోల్‌మాల్ వ్యవహారమని తెలిసినా అమాయకులైన వారు సిండికేట్ వ్యాపారుల పంచనచేరి టెండర్లు వేయడం విశేషం.

హైడ్రాలో "ఆట" విడుపు

# క్రికెట్‌తో సేదదీరిన సిబ్బంది

## బ్యాటింగ్‌తో అదరగొట్టిన కమిషనర్ రంగనాథ్

**హైదరాబాద్, అక్టోబరు 19,ప్రభాతవార్త:** నగర ప్రజలకు మెరుగైన జీవ నాన్ని అందించడానికి నిత్యం శ్రమించే హైడ్రా క్రికెట్ ఆటతో శనివారం సేదదీరింది. వర్షాకాలం వరద కష్టాలు తీర్చడంలో తలమునకలైన హైడ్రా క్రికెట్ ఆడి సందడిగా గడిపింది. ప్రభుత్వ భూములు, పార్కులు, చెరు వులు, నాలాలు, రహదారులతో పాటు ప్రజావసరాల ఉద్దేశించిన స్థలాలను కాపాడడంలో క్షణం తీరిక లేకుండా వున్న హైడ్రా సిబ్బంది క్రికెట్ ఆటలో బ్యాటుతో సిక్సర్ల వర్షం కురిపించారు. బౌలింగ్లో పిడుగులాంటి బాల్స్ వేసి వికెట్లు పడగొట్టారు. హైడ్రాలో అసెట్స్ ప్రొటెక్షన్, డిజాస్టర్ మేనేజ్మెంట్ విభాగాలు రెండు జట్లుగా రంగంలో దిగి నువ్వా నేనా అనేట్టు క్రికెట్లో పోటీ పడ్డాయి. హైడ్రా కమిషనర్ రంగనాథ్, అదనపు కమిషనర్ ఎన్. అశోక్ కుమార్, హైడ్రా అడిషనల్ డైరెక్టర్ వర్ల పాపయ్య, అదనపు కమిషనర్ అడ్మిన్ ఆర్. సుదర్శన్ గారు ఈ జట్లకు నాయకత్వం వహించారు. వీరి నేతృత్వంలోని క్రికెట్ జట్లు నువ్వ నేనా అనేట్టు పోటీ పడ్డాయి. అదనపు కమిషనర్ సుదర్శన్ బౌలింగ్ చేయాగా హైడ్రా కమిషనర్ రంగనాథ్, అడిషనల్ డైరెక్టర్ వర్ల పాపయ్యచక్కటి సమన్వయంతో బ్యాటింగ్ చేసి పరుగుల వర్షం కురిపించారు.

## వ్యాపారంగా మారిన న్యాయవిద్య

**చిక్కడపల్లి, అక్టోబరు 19 ప్రభాతవార్త:** తెలంగాణలో న్యాయ విద్య క్రమంగా వాణిజ్యీకరణ చెందడంపై ఆందోళనలు వ్యక్తమవుతున్నాయని విక్టీమ్స్ రైట్స్ ప్రొటెక్షన్ ట్రస్ట్ అండగా ఉంటుందని ఆ ట్రస్ట్ కన్వీనర్ కళ్లె నాగరాజా గిరిప్రసాద్ శర్మ వ్యాఖ్యానించారు. ముఖ్యంగా లాభాపేక్షకు ప్రాధాన్యతనిచ్చే ప్రైవేట్ న్యాయ కళాశాలల సంఖ్య పెరగడం, ఇది విద్యా ప్రమాణాల నాణ్యతను ప్రభావితం చేస్తుందన్నారు. ఇటీవలి నివేదికల ప్రకా రం, కొన్ని న్యాయ కళాశాలలు ప్రవేశాలకు విద్యార్థుల నుండి అధిక మొత్తం లో డొనేషన్‌లు వసూలు చేస్తున్నాయనే ఆరోపణలు వెలువడ్డాయి. మేనేజ్ మెంట్ కోటా, సీటు ఖరారు ఫీజు పేరుతో డొనేషన్‌లను వసూలు చేస్తున్నా రని, ఇది అర్హులైన విద్యార్థులకు ఆందోళన కలిగిస్తోందని, విద్యారంగంలో ఇలాంటి అక్రమాలు వెలుగులోకి రావడం ఇదే మొదటిసారి కాదన్నారు. విద్యార్థు లకు న్యాయం నేర్పించాల్సిన వ్యవస్థే అన్యాయంగా మారిపోయిం దని, సీట్ల కేటాయింపు ప్రక్రియ గందరగోళంగా, దోపిడీకి గురవుతోందని పేర్కొన్నారు.


















చీరలు పంపిణీ చేసిన దొంతు విశ్వనాథం కుటుంబసభ్యులు

## పారిశుద్ధ్య కార్మికులకు చీరల పంపిణీ

**ఆమనగల్లు, అక్టోబరు19, ప్రభాతవార్త:** ఆమనగల్లు పట్టణానికి చెందిన దొంతు విశ్వనాథం కుటుంబ సభ్యులు తమ విశ్వవిజయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పారిశుద్ధ్య కార్మికులకు ఉచితంగా చీరలను పంపిణీ చేశారు. ఆర్ఎస్ఎస్ శతాబ్ది వసంతాలు పురస్కరించుకుని దీపావళి పండుగ వేళ కార్మికులకు చీరలు అందించి గౌరవించారు. ఆదివారం తన నివాసంలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో దొంతు విజయలక్ష్మి విశ్వనాథం దంపతులు కుటుంబసభ్యులు కుమారుడు, కూతుర్లతో కలిసి ఆమనగల్లు మున్సిపాలిటికి చెందిన పారిశుద్ధ్య కార్మికులు, ఇతర రంగాల కార్మికులు దాదాపు 50 మందికి నూతన దుస్తులు, సామూహిక భోజనాలు అందించారు. ఈసందర్భంగా దొంతు విశ్వనాథం మాట్లాడుతూ దేశసేవలో ఆర్ఎస్ఎస్ వంద సంవత్సరాలు పూర్తి చేసుకోవడం గర్వకారణంగా ఉందన్నారు. దేశం కోసం ఆర్ఎస్ఎస్ అందిస్తున్న సేవల స్ఫూర్తితో పారిశుద్ధ్య కార్మికులను ప్రత్యేకంగా గౌరవించినట్లు ఆయన వివరించారు. పరిసరాల పరిశుభ్రతలో పారిశుద్ధ్య కార్మికుల కృషి ఎనలేనిదని ఆయన ప్రశంసించారు. అనంతరం కార్మికులకు నూతన చీరలు పంపిణి చేయడం ఆనందంగా ఉందని దొంతు విజయలక్ష్మి అన్నారు. ఈసందర్భంగా దొంతు విశ్వనాథం కుటుంబ సభ్యుల ఔదార్యాన్ని ప్రజలు కొనియాడారు. కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ ప్రతినిధులు బావండ్ల అంజయ్య, జెజ్జాయిల ఆనంద్, హిందూ శ్రీశైలం, యాదిరెడ్డి, దొంతు శ్రీను తదితరులు ఉన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం



మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేస్తున్న నాయకులు

**తలకొండపల్లి, అక్టోబరు19, ప్రభాతవార్త:** తలకొండపల్లి మండల పరిధిలోని మెదక్ పల్లి గ్రామానికి చెందిన దరువుల అంజయ్య(48), అనే వ్యక్తి ఆదివారం ఉదయం మృతి చెందాడు. కుటుంబ సభ్యుల వివరాల ప్రకారం గత కొన్ని రోజుల క్రితం కొబ్బరి చెట్టు పైనుంచి కిందపడి నడుముకు కాలు ఫ్యాక్చర్ కావడం జరిగింది. ఇటీవల అతను శరీరానికి ఇన్ఫెక్షన్ గురై అకస్మాత్తుగా ఆదివారం ఉదయం ఇంటిలో మృతి చెందాడు. విషయం స్థానిక నాయకులు శంకర్ ద్వారా తెలుసుకుని ఉప్పల చారిటబుల్ ట్రస్టు కుటుంబ సభ్యులను పరామర్శించి రూ. 3వేలు ఆర్థిక సహాయం అందజేశారు. మృతునికి భార్య దరువుల లక్ష్మమ్మ, కుమారుడు రాజు ఉన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు దరువుల శంకర్, మాజీ ఉపసర్పంచ్ షానమని నరేష్ రాజ్, ఈశ్వర్ గౌడ్, దరువుల రజనీకాంత్,రామచంద్రయ్య, , గోపాల్ ,యాదయ్య, పాండు( బద్రి), దశరథం, నవీన్, మహేష్, వెంకటయ్య, రాములు, గణేష్, మహేష్ ,సంపత్, విజయ్ ,కృష్ణ ,చిన్న యాదయ్య, చిన్న రాములు ,పెంటయ్య ,లక్ష్మయ్య తదితరులున్నారు.

## మృతుల కుటుంబాలకు డిసిసిబి డైరెక్టర్ పరామర్శ

### రూ. 5 వేలు ఆర్థిక సాయం అందజేత

**కడ్తాల్, అక్టోబరు 19, ప్రభాత వార్త :** కడ్తాల్ మండలంలోని ముద్విన్, ఎక్వాయిపల్లి, రాం నుంతల గ్రామంలో ఇటీవల మృతి చెందిన మృతుల కుటుంబాలను డిసిసిబి డైరెక్టర్, ఆమనగల్లు సింగల్ విండో చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా పలువురు నాయకులతో కలిసి పరామర్శించారు. మాజీ పిఎసిఎస్ చైర్మన్, మాజీ సర్పంచ్, మాజీ వైస్ ఎంపీపీ భాస్కర్ రెడ్డి భార్య నిర్మలమ్మ మృతి చెందారు. ఆమె కుమారుడు రాఘవరెడ్డిని పరామర్శించారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థించారు. అదేవిధంగా ఎక్వాయిపల్లి గ్రామానికి చెందిన ఐకెపి కార్యాలయంలో ఎం.బి.కె గా పని చేస్తున్న ఈర్లపల్లి మల్లేష్ మృతి చెందారు. రామ్ నుంతల మాజీ సర్పంచ్ శ్రీను నాయక్ మేనమామ పీ. పిక్య నాయక్ మృతి చెందారు. వారి మృతదేహాలను సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మల్లేష్ భార్య వెంకటమ్మను వెంకటేష్ గుప్తా పరామర్శించి రూ. 5000/ ఆర్థిక సహాయం అందజేశారు. అదేవిధంగా మహేష్ యాదవ్ రూ. ఐదువేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ జోగు వీరయ్య, మాజీ ఎంపీటీసీ లచ్చి రామ్ నాయక్, మాజీ సర్పంచులు యాదయ్య, శ్రీనివాస్, మాజీ ఉప సర్పంచ్ లు వినోద్, ముత్యాలు, మాజీ వార్డు మెంబర్లు మహేష్, బిక్షపతి, సింగల్ విండో డైరెక్టర్ వెంకటయ్య, పొట్టి శ్రీను, జంగయ్య, పోతుగారి మహేష్, సిద్దిగారి సురేష్, జంగయ్య, పాండు, పెద్దపంతు, చిన్న పంతు, హందా, జగన్నాయక్, రవి తదితరులు పాల్గొన్నారు.



## మంచాల వాసి నరేష్‌కి డాక్టరేట్

**మంచాల సెప్టెంబరు 19,ప్రభాతవార్త:** మంచాల మండలం చిన్న రెడ్డి గూడ గ్రామానికి చెందిన గ్యార నరేష్ ఆదివారం ఉస్మానియా యూనివర్సిటీలో డాక్టరేట్ అందుకున్నారు. డిస్ట్రిబ్యూషన్ సిస్టంలో నష్టాలు తగ్గించడంలో ఏఐ పాత్ర అనే అంశంపై పరిశోధనలు పూర్తి చేసినందుకు డాక్టరేట్ అందుకున్నానని నరేష్ తెలిపారు. ఈ సందర్భంగా నరేష్ మాట్లాడుతూ మార్మల ప్రాంతమైన చిన్న రెడ్డి గూడెం నుండి విద్యా ప్రయాణం ప్రారంభించిన నేను చిన్నతనంలో ఐదు కిలోమీటర్లు సైకిల్ పై స్కూలుకు వెళ్లాలని గుర్తు చేశారు. ఇది కేవలం విద్య ప్రయాణం కాదని జీవితపు ప్రతి అడ్డంకిని ఎదుర్కొని సాధించిన పోరాట యాత్ర అని చెప్పారు. తెలంగాణ మరియు ఉద్యమంలో తన పాత్రను గుర్తు చేసుకున్నారు. ఈ విజయం లో తన గురువు ప్రొఫెసర్ విద్యాసాగర్ మార్గదర్శకత్వంలోనే పూర్తయిందని అన్నారు. దీనికి సహకరించిన తోటి పరిశోధన విద్యార్థులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. గ్రామస్తుల నుండి కుటుంబ సభ్యుల నుండి గాని, స్నేహితుల నుండి గాని, ముఖ్యంగా తల్లిదండ్రుల కష్టాల త్యాగాల ఫలితమే ఈనాటి విజయమని తెలిపారు. పేదరికం మధ్యలో కూడా స్నేహితులు తల్లిదండ్రులు ఇచ్చిన ప్రోత్సాహమే తనను ఈ స్థాయికి తీసుకు వచ్చిందని గుర్తు చేశారు. ఈపీహెచ్డీ తన తల్లిదండ్రులకు అంకితం చేస్తున్నానని చెప్పారు. ఇది గౌరవం మాత్రమే కాదని అట్టడుగు వర్గాల నుండి, శ్రమజీవుల నుండి పోరాడుతూ ఎదిగిన ప్రతి విద్యార్థి గౌరవమని అన్నారు.

## ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యేకు తిరుమల లడ్డు

### ప్రసాదం ఇచ్చిన కాంగ్రెస్ సీనియర్ నేత సుక్య నాయక్

**నందిగామ, అక్టోబరు 19 ప్రభాతవార్త :** నందిగామ మండలం కాంగ్రెస్ సీనియర్ నేత, మేకగూడ మాజీ వార్డ్ సభ్యులు సూక్యనాయక్ తిరుమల దైవ దర్శనం అనంతరం తిరుమలలో లడ్డు ప్రసాదాన్ని తమ వీరాభిమానులు షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్‌రెడ్డిలకు అందజేసి ఆశీర్వాదం తీసుకున్నారు.



సుక్య నాయక్‌ను సన్మానించిన షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

# పల్లె ప్రగతికి ఎమ్మెల్యే చేయూత

## ధర్మతండాలో రహదారి పనులు ప్రారంభం

**నందిగామ, అక్టోబరు 19 ప్రభాతవార్త :** నందిగామ మండలం మేకగూడ గ్రామపంచాయతీ పరిధిలోని ధర్మ తండాకు వెళ్లే రహదారి మరమ్మత్తు పనులకు మాజీ వార్డ్ సభ్యుడు సుక్యనాయక్ ఆదివారం శ్రీకారం చుట్టారు. సంఘీగూడ రహదారి నుండి ధర్మ తండాకు వచ్చే రహదారి గోతులమయమై వచ్చి పోయే వాహనదారులకు ఇబ్బందిగా మారింది. ఈ దుస్థితిపై షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సహాయ సహకారంతో రహదారి గోతులను పూడ్చి మరమ్మత్తు పనులు చేపట్టారు.

ధర్మతండాలో రహదారి మరమ్మత్తుపనులు ప్రారంభమైన దృశ్యం



# కొడంగల్‌ను ఎడ్యుకేషన్ హబ్‌గా చేయాలి

### మెడికల్ కళాశాల,సమీకృత గురుకులాలను తరలించరాదు

### శ్రీవెంకటేశ్వర దేవాలయం నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు పెద్ద ఎత్తున బైక్ ర్యాలీ



కొడంగల్‌లో బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

**కొడంగల్,అక్టోబరు 19ప్రభాతవార్త :** మెడికల్ కళాశాల,సమీకృత గురుకులాలను తరలించి కొడంగల్‌కు అన్యాయం చేయరాదంటూ కెడిపి,జేఏసీ అద్వర్యంలో ఆదివారం బైక్ ర్యాలీ నిర్వహించారు.పట్టణంలోని శ్రీవెంకటేశ్వర దేవాలయం నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు పెద్ద ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించారు.అనంతరం అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందించారు.ఈ సందర్భంగా కెడిపి,జేఏసీ కన్వీనర్ కొట్రికె లక్ష్మీనారాయణగుప్త,కోకన్వీనర్లు గంటి సురేష్ కుమార్,ఎర్రన్‌పల్లి శ్రీనివాస్,రమేష్‌బాబు,ఎస్.ఎం.గౌసన్ తదితరులు మాట్లాడుతూ మెడికల్ కళాశాల,సమీకృత గురుకులాలను తిరిగి ఇక్కడే ఏర్పాటు చేసే వరకు ఉద్యమాన్ని ఉదృతం చేస్తామన్నారు.అన్ని అర్హతలు ఉన్న కొడంగల్‌ను ఎడ్యుకేషన్ హబ్‌గా చేయాలని వారు డిమాండ్ చేశారు.కొడంగల్‌లో ఏర్పాటు చేస్తామన్న మెడికల్ కళాశాల,సమీకృత గురురుకులాల తరలింపును ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.మెడికల్ కళాశాల,సమీకృత గురుకులాల ఏర్పాటుతో కొడంగల్ అభివృద్ధి చెందుతుందని ప్రజలు ఎంతో ఆశతో ఉంటే తరలింపుతో నిరాశకు గురైయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికైన ప్రభుత్వం నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కెడిపి సభ్యులు ఆనంద్‌లాహోటి,నందారం రాజేందర్, పవన్‌లాహోటి,సూర్యానాయక్,షీకర్,రవినాయక్,భీమ్‌రాజ్,ఎర్రన్‌పల్లి వెంకటయ్య,ప్రవీణ్,శివకుమార్, కిషన్‌సింగ్ ,పకీరప్ప, శ్రీనివాస్ ,దేవరాజ్,అరవింద్,పాండ్యానాయక్,శేఖర్ పాల్గొన్నారు.

# పేద ప్రజల ఆరోగ్యమే లక్ష్యంగా సుంకిరెడ్డి మొబైల్ హెల్త్ సేవలు

## చల్లంపల్లి గ్రామంలో విజయవంతమైన మొబైల్ హెల్త్ క్యాంప్ సేవలు

**కడ్తాల్, అక్టోబర్ 19, ప్రభాత వార్త :** పేద ప్రజల ఆరోగ్య భద్రతే లక్ష్యంగా సుంకిరెడ్డి మొబైల్ హెల్త్ క్యాంప్ సేవలు కొనసాగుతున్నాయని ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ టాస్క్ సిఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి అన్నారు. ఆదివారం కడ్తాల మండలం చల్లంపల్లి గ్రామంలోఐక్యత ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఏర్పాటు చేసిన (ఐదవ) ఉచిత వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. నిపుణులైన వైద్యుల చేత వైద్య శిబిరంలో పరీక్షించి రిపోర్టు ఆధారంగా అవసరమైన వారికి ఉచితంగా ఆర్గానిక్ కిట్స్‌లను పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా.. సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గ నిరుపేద ప్రజల ఆరోగ్యం పరిరక్షణే ధ్యేయంగా ముందుకు సాగుతున్నామని, అందులో భాగంగానే మా ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని ప్రతి మారుమూల గ్రామంలో కూడా ఉచిత ప్రాథమిక వైద్య సేవలు అందించాలనే సంకల్పంతో మొబైల్ హెల్త్ క్లినిక్ సేవలతో ప్రతి కుటుంబానికి అందుబాటులోకి తేవడం జరుగుతుందన్నారు.

చల్లంపల్లి గ్రామంలో మా ఐదవ క్యాపు ఉచిత పరీక్షలో దాదాపు 300 మంది వరకు ఉచిత రక్త పరీక్షలు నిర్వహించామని, అలాగే నిపుణులైన వైద్య బృందంతో వారికి తగిన సలహాలు సూచనలు అందిస్తూ వారికి ఆర్గానిక్ హెల్త్ కిట్స్ కూడా పంపిణీ చేశామని, ఇంత పెద్ద ఎత్తున క్యాంప్ సేవలు వినియోగించుకున్న గ్రామస్తులకు కృతజ్ఞతలు తెలిపారు ఉచిత మొబైల్ హెల్త్ క్లినిక్ సేవలు నియోజకవర్గ వ్యాప్తంగా నిర్విరామంగా కొనసాగుతాయని తెలిపారు.



పేద ప్రజల ఆరోగ్యమే లక్ష్యంగా సుంకిరెడ్డి మొబైల్ హెల్త్

ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు చల్లా సురేందర్ రెడ్డి, చల్లా మాధవ రెడ్డి, గోసుల తిరుపతి రెడ్డి, పర్వతాలుయాదవ్, నాయిని నరేందర్, చల్లా అమర్నాథ్ రెడ్డి, జైపాల్ రెడ్డి, రచ్చ శ్రీరాములు , మాలే శ్రీశైలం గౌడ్, గడ్డం వెంకటేష్, మర్ల శ్రీశైలం యాదవ్, పోతుగంటి అశోక్, మాలే రాములు గౌడ్, ఐక్యత ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ దేవాలయం సిబ్బందికి రూ.40 వేలు వేతనాలు అందజేత

### త్రిబుల్‌ఆర్ బ్రదర్స్ ఔదార్యం..!

**నందిగామ, అక్టోబరు 19 ప్రభాతవార్త :** నందిగామ మండల కేంద్రానికి చెందిన మాజీ సింగిల్ విండో చైర్మన్, ప్రముఖ పారిశ్రామికవేత్త త్రిబుల్ ఆర్ బ్రదర్స్ రేగొండ రవీందర్ రెడ్డి శనివారం హనుమాన్ దేవాలయ పురోహితులు, సేవకులకు అక్టోబర్ నెల వేతనాన్ని షాద్నగర్ మాజీ ఏఎంసీ చైర్మన్ వంకాయల నారాయణరెడ్డి గారికి రూ.40 వేలు అందజేశారు. ఈ సందర్భంగా రవీందర్ రెడ్డి సేవలను అభినందిస్తూ శాలువవేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లెల్ల బాల్రెడ్డి, ధారలింగం, ఎదిరే శ్రీకాంత్ గౌడ్ తదితరులు ఉన్నారు.



హనుమాన్ దేవాలయ పురోహితుల, సేవకుల వేతనం అందజేస్తున్న ఆర్ రవీందర్ రెడ్డి

# అన్ని దానాలలో అన్నదానం మహాదానం

### ..టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ధారాసింగ్

**పెద్దేముల్, అక్టోబరు 19, ప్రభాతవార్త:** అన్ని దానాలలో అన్నదానం మహాదానమని టిపిసిసి ప్రధాన కార్యదర్శి ధారా సింగ్ అన్నారు. ఆదివారం పెద్దేముల్ మండలం రేగొండి గ్రామంలో నిర్వహించిన మైసమ్మ దేవాలయ వార్షికోత్సవాలకు ఆయన హజరై అమ్మవారిని దర్శించుకున్నారు. వార్షికోత్సవం సందర్భంగా మాజీ ఉపసర్పంచ్ శాఖమొల్ల శివకుమార్ అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ధారాసింగ్ మాట్లాడుతూ ప్రతిఒక్కరూ దైవచింతన కలిగియుండాలని అన్నారు. భగవంతుడ్ని నమ్మిన ప్రతిఒక్కరికి కష్టాలు దూరమై సుఖాలు ప్రాప్తిస్తాయని అన్నారు. దేవాలయ వార్షికోత్సవాలలో శివకుమార్ అన్నదానం ఏర్పాటు చేయడం అభినందనీయమని కొనియాడారు. సమాజసేవకు ప్రతిఒక్కరూ పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ ఏ బ్లాక్ అధ్యక్షులు లొంక నర్సిములు, యువనాయకులు రుద్రారం మహిపాల్‌రెడ్డి, సాయిని శ్రీనివాస్‌రెడ్డి, గంగసారం హర్షవర్ధన్‌రెడ్డి, ఇందూరు మహేష్, కొండాపూర్, చైతన్యనగర్ మాజీ సర్పంచులు కొమిరె చంద్రయ్య, అంజిలయ్య, సీనియర్ నాయకులు కోనేరు మానెయ్య, పుల్లమొల్ల బందెప్ప, పాపయ్య, మహదేవి, జంగాల లింగేష్, కూర మల్లేష్, అశోక్ కుమార్, కొలుకుంద వెంకటయ్య, కూర యాదయ్య, డీలర్ లాలు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ధారాసింగ్

# తూంకుంటలో పారిశుద్ధ్య కార్మికులకు ఉచిత దుస్తుల పంపిణీ

### జిల్లా ఆర్టీఏ మెంబర్ బి.జైపాల్‌రెడ్డి

**శామీర్‌పేట, అక్టోబరు 19, ప్రభాతవార్త:** తూంకుంట మున్సిపాల్టీ పారిశుద్య కార్మికులకు ఉచితంగా బట్టలను మేడ్చల్ జిల్లా ఆర్టీఏ మెంబర్ బి.జైపాల్‌రెడ్డి పంపిణీ చేశారు. ఆదివారం శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపల్ కార్యాలయం వద్ద మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి తోటకూర వజ్రేశ్‌యాదవ్ పుట్టిన రోజును పురస్కరించుకుని ఆయన పారిశుద్య కార్మికులకు ఉచితంగ బట్టలను పంపిణీ చేశారు. ప్రజాసేవలో ముందుంటున్న తోటకూర వజ్రేశ్‌యాదవ్ మరిన్ని పుట్టిన రోజులు జరుపుకోవాలని తూంకుంట మున్సిపాల్టీకి చెందిన సుమారు 150మంది పారిశుద్య కార్మికులకు బట్టలను పంపిణీ చేసినట్లు బి.జైపాల్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవరయాంజాల్ శ్రీసీతారామ ఆలయ చైర్మన్ పి.లక్ష్మినారాయణ, ధర్మకర్త జి.హరికృష్ణ, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కత్తి రమేశ్, మున్సిపల్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఆర్.శ్రీనివాస్‌యాదవ్, వార్డు కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గట్టు ప్రదీప్‌కుమార్, ఎన్ఎస్‌యుఐ నాయకులు పి.సాయిమనీష్, మణి తేజ, తదితరులు పాల్గొన్నారు.

**..దేవరయాంజాల్‌లో జరిగిన ఉచిత వైద్య శిబిరం..**

తూంకుంట మున్సిపాల్టీ పరిధిలోని దేవరయాంజాల్‌లో ఉచిత వైద్య శిబిరం జరిగింది. మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి తోటకూర వజ్రేశ్‌యాదవ్ పుట్టిన రోజును పురస్కరించుకుని ఉచిత వైద్య శిబిరంను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్టీఏ మెంబర్ బి.జైపాల్‌రెడ్డి, దేవరయాంజాల్ రామాలయ చైర్మన్ పి.లక్ష్మినారాయణ, డాక్టర్లు శ్రీనివాస్‌యాదవ్, వెంకటేశ్వర్ల ఆధ్వర్యంలో ఈ శిబిరం జరిగింది. గుండ్లపోచంపల్లి శ్రీమేరు హాస్పిటల్ వైద్య బృందం డాక్టర్లు జి.నరేశ్, ఎల్ ధీరజ్, తేజస్విని, సిబ్బంది కె.అవినాష్, పిలిప్స్ జార్జ్ బి.రమేశ్, వి.శ్రీకాంత్, పి.సారిక, బి.శ్యామల, రోమనికోచ్, మోనికా హజోంజ్‌లు పాల్గొన్నారు. ఈ శిబిరంలో సుమారు 95మందికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించి ఉచితంగ మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ ఉపసర్పంచు తిరుపతి శంకర్ గౌడ్, ధర్మకర్త వి.మురళిగౌడ్, మున్సిపల్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఆర్.శ్రీనివాస్ యాదవ్, కిసాన్‌సెల్ అధ్యక్షులు ధర్మారెడ్డి, నాయకులు ఎం.సాయి కుమార్, పి.సాయి మనీష్, పి.మణ తేజ్, పాల్గొన్నారు.



తూంకుంట మున్సిపల్ కార్యాలయం వద్ద పారిశుద్య కార్మికులకు ఉచితంగ దుస్తులను పంపిణీ చేసిన జిల్లా ఆర్టీఏ మెంబర్ బి.జైపాల్‌రెడ్డి,పాల్గొన్న నాయకుల దృశ్యం





## రామేశ్వరం దారి బాగు చేయండి...

**షాద్‌నగర్ రూరల్, అక్టోబరు 16, (ప్రభాత వార్త) :** ఫరూఖ్‌నగర్ మండలం పరిధిలోని రామలింగేశ్వర దేవాలయానికి వెళ్లే మార్గం పూర్తిగా గుంతల మయంగా మారింది. దీంతో స్థానిక గ్రామ పంచాయతీ ప్రజలతో పాటు చుట్టు పక్కల గ్రామాలైన రాయికల్, విఠ్యాల తదితర గ్రామాల ప్రజలు నిత్యం రాకపోకలకు అవస్థలు పడుతున్నారు. ఎంతో ప్రసిద్ధి చెందిన రామేశ్వరానికి నిత్యం వందలాది మంది భక్తులు తరలి వస్తుంటారని ఇలాంటి పుణ్యక్షేత్రమైన దేవాలయానికి రహదారి సరిగ్గా లేకపోవడంతో ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారని స్తానిక ప్రజలు వాపోతున్నారు. రానున్నది కార్తీక మాసం కావడంతో దేవాలయానికి ప్రజలు ప్రతినిత్యం వందలాదిగా తరలి రావడం జరుగుతుందని, రహదారి మరింత ఇబ్బందికరంగా మారే అవకాశం ఉందని, సంబంధిత అధికారులు వెంటనే స్పందించి ఈ రహదారిని బాగు చేయించాలని వారు కోరుతున్నారు.



నందిగామ మండలం సిడితండా వద్ద అండర్ వే బ్రిడ్జి దుస్థితి

## పాదచారులకు దారేది..?

### ప్రాణాలు పోతున్నా పట్టించుకోని ఆర్అండ్‌బి అధికారులు

**నందిగామ, అక్టోబరు 16, (ప్రభాత వార్త) :** నందిగామ మండలం 44 వ బైపాస్ జాతీయ రహదారి పక్కన ఉన్న సిడితండాకు ప్రజలు వెళ్లాలంటేనే ప్రాణాలను అరిచేతిలో పెట్టుకొని వెళ్లాల్సిన దుస్థితి దాపూరిచింది. బైపాస్ జాతీయ రహదారిపై ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మించిన క్రింది నుండి వెళ్లడానికి ప్రజలు రాకపోకలు సాగించడానికి సౌకర్యం కల్పించలేదు. పైగా వర్షపు నీరు చేరి మడుగులా ఏర్పడ్డ పట్టించుకునే దిక్కే కరువైంది. గత నెల రోజుల క్రితం తాటిగడ్డ తండాకు చెందిన జటావత్ చాందిని అయ్యప్ప కాలనీలో కూరగాయలమ్మి తిరిగి వచ్చే క్రమంలో రోడ్డు ప్రమాదానికి గురై ప్రాణాలు కోల్పోయింది. గతంలో సిడితండాకు చెందిన మహిళ రోడ్డు దాటే క్రమంలో మృత్యుపాలైంది. ఆవులు,,గొర్లు, మేకల పోషణ దారులు రోడ్డు దాటాలంటేనే వెనకంజ వేస్తున్నారు. ఎంతో మందికి తీవ్ర గాయాల పాలై క్షతగాత్రులైన సందర్భాలున్నాయి.ప్రాణాలు పిట్టలా రాలుతున్న సంబంధిత ఆర్ అండ్ బీ శాఖ అధికారులు పట్టించుకున్న దాఖలాలు లేవు. నిత్యం ఈ రహదారి గుండా గిరిజన రైతులు, కూలీలు, కార్మికులు, కర్షకులు, చిరు వ్యాపారులు రాకపోకలు సాగిస్తుంటారు. ఇప్పటికైనా బ్రిడ్జి అండర్ వే ను పునరుద్ధరించి పాద పాదచారులు రాకపోకలు సాధించేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## యాదవులంతా ఐక్యంగా ఉండాలి



నూతన కార్యకవర్గ సభ్యులను సన్మానిస్తున్న రాఘవేందర్ యాదవ్

**దుద్యాల్, అక్టోబరు 19, ప్రభాతవార్త:** యాదవులంత ఐక్యంగా ఉంటూ అన్ని రంగాల్లో రాణించాలని అఖిల భారత యాదవ సంఘం జిల్లా ఉపాధ్యాక్షుడు పుర్ర రాఘవేందర్ యాదవ్ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని పోలేపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యవర్గ సమావేశానికి మండల అధ్యక్షుడు కావలి నర్సిములుతో కలిసి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మండల వ్యాప్తంగా యాదవులు అందరు కలిసి కట్టుగా ముందుకు సాగాలని,రా ాన్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీచేయాలని సూచించారు. రాజకీయంగా ఎదగాలని పేర్కొన్నారు. గ్రామంలో అందరికి ఆదర్శంగా ఉంటు గ్రామాల అభివృద్ధిలో పాలు పంచుకోవాలని సూచించారు. అనంతరం పోలేపల్లి గ్రామ కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎ న్నుకున్నారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం సభ్యులు పెంటయ్య, చంద్రయ్య, నర్సిములు, నరసింహ, వెంకటేష్, ముని కుమార్, వెంకటేష్, సారంగి, నరేశ్, మల్లేశ్. కొడయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎనిమిది మంది పేకాట రాయుళ్ల అరెస్ట్

### -రూ.63 వేలు స్వాధీనం

**ధారూరు, అక్టోబరు 19, ప్రభాతవార్త:** పేకాట ఆడుతున్న స్థావరంపై టాస్క్ ఫోర్స్ పోలీసులు శనివారం సాయత్రం దాడి చేసి ఎనిమిది మంది పేకాటరాయుళ్ల ు అదుపులోకి తీసుకున్నారు. వివరాల్లోకి వెళితే, ధారూర్ మండల పరిధిలోని అంతరం గ్రామ శివారులో పేకాట అడుతున్నారనే నమ్మదగిన సమాచారం మేరకు వికారాబాద్ జిల్లా టాస్క్ ఫోర్స్ సీఐ అన్వర్ పాషా, సిబ్బంది ,ధారూర్ పోలీసులు దాడి చేశారు. పేకాట ఆడుతున్న ఎనిమిది నీ అదుపులోకి తీసుకోని వారి ుంచి రూ.6,300 నగదు ు స్వాధీనం చేసుకున్నారు. దీనిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై సున్నం రాఘవేందర్ తెలిపారు.

## తలకొండపల్లి బీసీ జేఏసీ మండల కార్యవర్గం ఎన్నిక

### చైర్మన్‌గా గుజ్జారి రాఘవేందర్

**తలకొండ పల్లి అక్టోబరు19,ప్రభాత వార్త:** తలకొండపల్లి మం డల కేంద్రంలోని లక్ష్మీ ్మనరసింహస్వామి ఆలయ ప్రాంగణంలో ఆదివారం మండలంలోని బీసీ ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో బీసీ జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు...

..జేఏసీ చైర్మన్ గా గుజ్జారి రాఘవేందర్, గౌరవ చైర్మన్ గా తిరుమణి నిర్మల, పద్మ నరసింహ, సిఎల్ శ్రీనివాస్ యాదవ్, బక్కి కుమార్, వైస్ చైర్మన్ గా బోసు వెంకటయ్య, టి రవి గౌడ్, పుట్ట పాండు, కానుగుల వెంకటయ్య, అడ్వైజర్ గా విష్ణువర్ధన్, ప్రధాన కార్యదర్శులుగా రవీందర్ యాదవ్, అనిల్ ముదిరాజ్, బాల కుమార్ గౌడ్, శ్రీశైలం యాదవ్, నూకం వెంకటయ్య, కోశాధికారులుగా వెంకటాచారి, టి విష్ణు గౌడ్, ప్రసాద్ జి, కట్టెల శేఖర్ యాదవ్, నీలకంఠం పాండు, కార్యదర్శులుగా మల్లేష్ యాదవ్, లింగం గౌడ్, రామాంజనేయులు, కెంచ రమేష్, చంద్రయ్య ముదిరాజ్, ఆర్ భాస్కర్, కార్యదర్శిగా జె రమేష్, శ్రీకాంత్ గౌడ్, పాండు యాదవ్, బాలకృష్ణ, సోషల్ మీడియా ఇంచార్జ్ బోల యాదగిరి, వెంకటేష్, మల్లేష్, స్వామి గౌడ్, వట్టేల శేఖర్, లీగల్ అడ్వైజర్ గా కృష్ణ గౌడ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అదే విదంగా 27 మందిని ఈసీ మెంబర్స్ గా ఎన్నుకున్నారు...